క్లుప్తంగా

రైతు సంక్షేమమే ధ్యేయం



బస్వాపురం కాల్వకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముత్తిరెడ్డిగూ డెం, దీప్తి హోటల్ వద్ద బస్వాపురం ప్రాజెక్టు కాల్వ పనులను పరిశీలించారు. అనంతరం గుచ్చుబావి వద్ద పనులు పూర్తి కావడంతో కాల్వ వద్ద పూజలు చేసి ఆ గ్రామ చెరువుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగు, తాగు నీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 2020లో ఎల్ఆర్ఎస్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీ పొందాలని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2020కి ముందు అనుమతిలేని లే–అవుట్లలో 10శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కాని వాటిని కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి రాయితీ పొందాలని పేర్కొన్నారు. మార్చి 31వ తేదీ వరకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

చౌటుప్పల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 9న ఐలు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో నిర్వహించనున్న మహిళా న్యాయవాదుల హక్కుల సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం చౌటుప్పల్‌లోని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలోఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, తాడూరు పరమేష్, జిల్లా రమేష్, ఎండీ.ఖయ్యూం, స్వాతి, వనజ, శ్రీశైలం, జంగయ్య, శంకర్, రాఘవేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం సందర్శన

భువనగిరి: మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల సహృదయ వృద్ధాశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవిలత సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో కల్పిస్తున్న వసతుల గురించి వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో ఉన్న వారికి వైద్య సేవలు అందించేందుకు జిల్లా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రీతిస్వరూప్ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ

వలిగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని మంగళవారం జెడ్పీ సీఈఓ శోభారాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు పరిశీలించారు. అనంతరం నాగారం గ్రామంలో నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి , ఎంపీ, కేథారీశ్వర్, పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరందించాలి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ పరిసర గ్రామాల్లోని చెరువులను నింపి రైతులకు సాగునీరందించాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సర్వేల్ గ్రామంలో జలసాధన సమితి ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాగు జలాల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలు పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపుపై హర్షం

మోత్కూరు : ఉమ్మడి వరంగల్ – ఖమ్మం – నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్‌టీయూ అభ్యర్థి పింగళి శ్రీ పాల్‌రెడ్డి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.గోపాల్‌రెడ్డి, ఇండ్ల రాంప్రసాద్, సుధీర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్, జయశ్రీ, నర్సయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : పీఆర్‌టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాంధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కురాకుల రవీందర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సబిత , యాకస్వామి, రాజవర్ధన్ రె డ్డి, యాదగిరి, రామచంద్రు, రాంరెడ్డి, లక్ష్మ య్య, సైదులు, నరసింహారెడ్డి, విజలక్ష్మి, నాయకులు శాంసన్ నరేష్, శేఖర్ పాల్గొన్నారు.

అందని హోమియో వైద్యం

- ఎనిమిది నెలలుగా డాక్టరు లేరు
- ఖాళీగా ఫార్మసిస్ట్, కాంపౌండర్, అటెండర్ పోస్టులు
- ఆసుపత్రికి స్వీపరే దిక్కు
- ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు



పోచంపల్లి ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల

భూదాన్‌పోచంపల్లి: మండల ప్రజలకు హోమియోపతి వైద్యం అందని ద్రాక్షగా మారింది. భూదాన్‌పోచంపలి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల ఎనిమిది నెలలుగా డాక్టర్ లేక వైద్య సేవలు అందడం లేదు. గతంలో ఈ వైద్యశాలలో రోజూ 150 నుంచి 200 వరకు ఓపి ఉండేది. ఆరేళ్ల క్రితం స్వైన్‌ఫ్లూ సమయంలో ఈ వైద్యశాల ఆధ్వర్యంలో ఊరూరా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలందించారు. కానీ నేడు సేవలందించే సిబ్బందే లేకుండా పోయారు.

ప్రస్తుతం స్వీపరే దిక్కు

ఆసుపత్రిలో డాక్టర్, ఫార్మాసిస్ట్, కాంపౌండర్, అటెండర్ ఎవ్వరూ లేరు. స్వీపర్ ఒక్కడే ఆసుపత్రికి దిక్కయ్యాడు. ఇతనే రోజూ వచ్చి ఆసుపత్రిని ఊడ్చి వెళ్తున్నాడు. గతంలో ఆలేరు మండలం కొలనుపాక హోమియోపతి ఆసుపత్రికి చెందిన వైద్యురాలు లలిత డిప్యుటేషన్‌పై పోచంపల్లిలో గురు, శుక్ర, శనివారం మూడు రోజులు పాటు వైద్యసేవలందించేవారు. కాని ఈమె గత సంవత్సరం జూలైలో మేడ్చల్ జిల్లాకు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఆసుపత్రికి డాక్టరు లేరు. నాలుగేళ్లుగా ఫార్మాసిస్ట్ పోస్టు కూడా ఖాళీగా ఉంది. ఇక ఇక్కడ పనిచేసిన కాంపౌండర్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అటెండర్ రిటైర్డ్ అయి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఒక్క పోస్టు కూడా భర్తీ కాలేదు. ప్రస్తుతానికి స్వీపర్ ఒక్కడే విధులు నిర్వర్తిస్తున్నాడు.

రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి



పోచంపల్లిలోని హోమియోపతి ఆసుపత్రికి ఎప్పుడూ తాళం వేసే ఉంటుంది. చాలా మంది ప్రజలు వైద్యం కోసం వచ్చి వెనుతిరిగి పోతున్నారు. గత్యంతరం లేక ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయిస్తున్నాం. రెగ్యులర్ డాక్టర్‌ను, వైద్యసిబ్బందిని నియమించి వైద్యసేవలందించాలి.

– హరినాథ్, భూదాన్‌పోచంపల్లి

పట్టించుకొనే వారు లేరు!

మండల హోమియోపతి ఆసుపత్రిని పట్టించుకొనే వారు కరువయ్యారు. పోచంపల్లి మున్సిపాలిటీగా మారింది. నేటి దైనందిత జీవనం విధానాం వల్ల రోజురోజు హోమియోపతి మందులు వాడే రోగుల సంఖ్య కూడా పెరిగింది. కానీ, ఇక్కడ వైద్యులు, సిబ్బంది లేని కారణంగా హోమియోవైద్యం ప్రజలకు అందకుండా పోయింది. దాంతో వివిధ గ్రామాల నుంచి వైద్యసేవల కోసం వచ్చే రోగులు నిరాశతో వెనుతిరిగిపోతున్నారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



జల బిందెలు తీసుకుని ప్రదర్శనగా వస్తున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీ బసవ లింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శత ఘటాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు జలబిందెలను ఎత్తుకుని డప్పు వాయిద్యాలతో ప్రదర్శనగా వచ్చి శివలింగానికి అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఏనుగు మహిపాల్‌రెడ్డి, ధర్మకర్తలు వనం లక్ష్మణ్, పురుషోత్తం, మహేశ్, యాదిరెడ్డి, మైసగోని మహేశ్, చంద్రయ్య, కప్పల ప్రేమ్‌కుమార్, జయసూర్య, కళావతి, యాదయ్య, యాదగిరి, అర్చకులు శ్రీనివాసశర్మ, లక్ష్మీకాంతశర్మ పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం పుణ్యాహవాచనం, క్షీరాభిషేకం, పుష్పాలంకరణ, సహస్ర నామార్చన, అంకురార్పణ, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, గట్టు పాండురంగారెడ్డి, స్వరూప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



వలిగొండ : భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న వేద పండితులు

వలిగొండ : మండలంలోని ముద్దాపురం గ్రామంలో గల శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వేద పండితులు డింగిరి శేషాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం కోడితాల అశోక్ దంపతుల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ ఉప్పల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో కొలువైఉన్న ఉప్పలమ్మ తల్లి కల్యాణ మహోత్సవ వేడుకలను మంగళవారం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనంలో నైవేద్యం తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకలో జెల్ల వెంకటేశం, వనం భిక్షపతి, బూసాని యాదగిరి, వెంకటయ్య, లవనం ఉపేందర్, సుధాకర్, రాజు, వెంకటేశం, బొడ్డు సురేందర్, కొమ్ము శేఖర్, లగ్గోని యాదయ్య, లవనం నరేందర్, నర్సింహాచారి, టి. బాలరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



యాదగిరిగుట్ట : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, రైతులు

యాదగిరిగుట్ట: పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. పాడి రైతులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యాదగిరిగుట్టలోని విజయ డెయిరీ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం విజయ డెయిరీ ఇన్‌చార్జీ బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, రైతు సంఘం పేరబోయిన బంగారి, విజయ డైరీ గుండ్లపల్లి చైర్మన్ కంబాల మహేష్, సిపిఐ పట్టణ పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, రైతులు కంబాల కృష్ణ, బొడ్డు యాదగిరి, పేరబోయిన సత్యం, కంబాల రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : పాడి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే చిల్లించాలని కోరుతూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో రాజాపేట చిల్లింగ్ సెంటర్ మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు కర్ణాకర్, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి మూల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు



భువనగిరి : స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

భువనగిరి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ, తపస్ బలపర్చిన అభ్యర్థి కొమురయ్య గెలుపొందడంపై హర్షం చేస్తూ బీజేపీ నాయకులు మంగళవారం పట్టణ కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, చందా మహేందర్ గుప్తా, నరాల శ్రీనివాస్, భిక్షతి, పట్నం శ్రీనివాస్, వైజయంతి, కపిల్, అచ్చయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఉమ్మడి కరీంనగర్ – నిజామాబాద్ – మెదక్ ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపాస్, బీజేపీ బలపర్చిన అభ్యర్థి మల్కా కొమురయ్య విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్తూరు నవీన్ కుమార్, లింగాల నరసింహ, మరాటి కుమారస్వామి, ఇమ్మానియల్ నాగరాజు, యాదగిరి రమేష్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో..

మోత్కూరు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ, తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపొందడంపై మంగళవారం మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కలిమెల నర్సయ్య, నిలిగొండ మత్స్యగిరి, దామర సత్యనారాయణచారి, ఆనందం, కట్ట రామలింగం, వల్లాల నర్సయ్య, ఆళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మైక్ సెట్ బహూకరణ

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ పంచముఖ రామలింగేశ్వర ఆలయానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మంగళవారం మైక్ సెట్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

భువనగిరి : పట్టణంలోని ఆశ్రమ పాఠశాలను మంగళవారం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి డాక్టర్ శరత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంటన డీఆర్‌డీఓ నాగిరెడ్డి, పాఠశాల ఇన్‌చార్జ్ సందీప్ ఉన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిసకావొద్దు

మోత్కూరు : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని రామన్నపేట సీఐ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ కంట్రోలర్‌కు వినతి

చౌటుప్పల్ : ఇంటర్ పరీక్షల సమయానికి అనుగుణంగా గ్రామాలకు బస్సు సర్వీసులను నడిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ ఆర్టీసీ బస్‌స్టేషన్ కంట్రోలర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తీగుళ్ల శ్రీనివాస్, వరుణ్, నందు, అఖిల, గ్రీష్మ తదితరులు ఉన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనువాస్‌యాదవ్

భూదాన్‌పోచంపల్లి : అఖిలభారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని దంతూర్ గ్రామానికి చెందిన మాకోలు శ్రీనివాస్ యాదవ్‌ను నియమిస్తూ మంగళవారం జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యంయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన ఆయోధ్యలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు జంగయ్యయాదవ్, ముత్యాల వెంకటేశ్, ఉడుతల శంకర్, శ్రీరామ్, భట్టు శ్రీనివాస్, ముద్దం మహిపాల్ ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

గుండాల : మండలంలోని నూనెగూడెం గ్రామంలో తన పేరు మీద ఉన్న భూమిని మలిపెద్ది రజిత అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుందని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన కప్పరి కృష్ణారెడ్డి మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అక్రమంగా చేసుకున్న రిజిస్ట్రేషన్‌ను నిలుపుదల చేయాలని దరఖాస్తు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. ఆయన వెంట గారెపాక గాలయ్య, మదూరి నర్సిరెడ్డి, పాండు రెడ్డి, సురేష్ ఉన్నారు.

ప్రమాదవశాత్తు చెట్లు దగ్ధం

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ బాంబుల కంపెనీ సమీపంలో ప్రమాదవశాత్తు మంగళవారం మంటలు అంటుకున్నాయి. దీంతో కంపెనీ ఆవరణలో గల చెట్లు దగ్ధమయ్యాయి. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలార్పారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై ఉపేందర్ పరిశీలించారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

రామన్నపేట : పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దని ఎస్ఐ పి.మల్లయ్య అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎల్ రాజు, బొడ్డుపల్లి వెంకటేశం, శివకుమార్, ఉదయ్‌కుమార్, పి.గాయత్రీ, దామెర వంశీక్రిష్ణ, గోపిక, నిషి, చరణ్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



యాదగిరిగుట్ట : హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న అధ్యాపకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సూపరింటెండెంట్లు జ్యోతి, నవీన్‌కుమార్ మంగళవారం తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 136 మంది, మోడల్‌స్కూల్ లో 157 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థులంతా గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉదయం 9గంట ల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు చేతిగడియారాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులంతా ఈ విషయాన్ని గమనించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

బొమ్మలరామారం : మండలంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగు నీరు, ప్రభుత్వ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యోమీమా తెలిపారు.

చౌటుప్పల్ : మండలంలో ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల కళాశాల, తెలంగాణ మోడల్ కళాశాల, శ్రీగాయత్రి జూనియర్ కళాశాల, ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

వలిగొండ : ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వలిగొండ శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, లోతుకుంటలోని మోడల్ స్కూల్ లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మోత్కూరు : మండలంలో బుధవారం నుంచి జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ పరశురాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు 28 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు.

ఆలేరురూరల్ : ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 364, రెండవ సంవత్సరం 287 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి జరుగనున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పరీక్షల నిర్వా అధికారి బలరాం, డీఓ అరుణ కుమారి తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగే పరీక్ష గదులను పరిశీలించి, హాల్ టిక్కెట్ నంబర్లను వేయించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావొద్దని సూచించారు.

పద్మశాలీలు సంఘటితం కావాలి

రామన్నపేట : పద్మశాలీలు సంఘటితం కావాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళీ పిలుపునిచ్చారు. ఈ నెల 9న హైదరాబాద్‌లోని నాంపల్లి గ్రౌండ్స్‌లో నిర్వహించే అఖిలభారత మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం సిరిపురం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు, యువజనసంఘం అధ్యక్షుడు అవ్వారు భాస్కర్, జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది శ్రీధర్, నాయకులు ఇడెం శ్రీనివాస్ బడుగు రమేష్, పున్న వెంకటేశం, రాపోలు బలరాం, వనం అంజయ్య, సంగిశెట్టి సుదర్శన్, జెల్ల శ్రీనివాస్, గంజి రంగయ్య, పున్న రమేష్, రచ్చ యాదగిరి,కోడి పాండు, పున్న అమరేందర్, అప్పం గోవెుల్ పాల్గొన్నారు.

రాజాపేట : ఈ నెల 9 నుంచి నిర్వహించునన్న తెలంగాణ అఖిలభారత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ భక్తమార్కండేయ దేవాలయం ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశం, నాగేష్, శ్రీధర్, శ్రవణ్, శ్రీశైలం, లక్ష్మీనారాయణ, హరినాథ్, వైకుంఠం, బాలకిషన్, నారాయణ, సాయికృష్ణ, గోపాల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన



భువనగిరి-గజ్వేల్ రోడ్డుపై ఖాళీ బిందెలతో రాస్తారోకో చేస్తున్న కాలనీ వాసులు

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామ పరిధిలోని పెద్దమ్మ కాలనీలో 15 రోజులుగా తాగు నీరు రావడం లేదని కాలనీకి చెందిన పలువురు మహిళలు మంగళవారం భువనగిరి–గజ్వేల్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 15 రోజులుగా తాగు నీరు రాకున్న ఎ వరూ పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లపై చర్య తీసుకోవాలని వినతి

మోత్కూరు : విద్యా సంస్థల నిబంధనలు ఉల్లంఘిస్తూ ముందస్తు అడ్మిషన్లలు చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డికివినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి అడ్మిషన్లు చేయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, నాయకులు చందు, లోకేష్ పలువురు నాయకలుఉ తదితరులు పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటించాలి



మాట్లాడుతున్న దివీస్ ప్రతినిధులు

చౌటుప్పల్ : ఉద్యోగులు, కార్మికులు తాము పని చేసేచోట భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్‌లు ఎస్.రామకృష్ణ, జి.హేమంత్‌కుమార్, పి.శ్రీనివాస్ రావులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమలో మంగళవారం 54వ జాతీయ భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. భద్రతానియమాలను పాటిస్తామని ఉద్యోగులు, కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. విధిగా తలకు హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్‌లు బాలకిషోర్, పెండ్యాల సుధాకర్‌రావు, భద్రత అధికారులు యస్.సాంబశివరావు, కె.ఉమామహేష్, ఉద్యోగులు, సిబ్బంది, పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం



డ్రెయినేజీ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

సాక్షి ఎఫెక్ట్..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని రాయిగిరి–మోత్కూరు మెయిన్ రోడ్డు వెంట డ్రెయినేజీ లేక రోడ్డుపై పారుతున్న మురుగు నీటితో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఈ నెల 3న 'రోడ్డుపై మురుగు..దుర్గంధంతో పరుగు' అనే శీర్షితో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం రాయిగిరి–మోత్కూరు మెయిన్ రోడ్డుపై డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. డ్రెయినేజీ కాల్వ నిర్మాణ పనులను ఎంపీడీఓ రాములు నాయక్, ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి పరిశీలించారు.

రోడ్డు పక్కన బావులకు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని నారాయణగిరి గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయబావి వద్ద రక్షణ గోడ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం సీపీఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, గూడురు రాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, సామల సత్తిరెడ్డి, అనిల్‌రెడ్డి, ఎలగందుల రాజయ్య, దుబ్బాక రాజు, మైసయ్య, వంగూరి శ్రీను పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న టీఎండీఏ నాయకులు

యాదగిరిగుట్ట: తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని టీఎండీఏ (తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్) నాయకులు అన్నారు. మంగళవారం వారు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని మా ట్లాడారు. డిస్ట్రోఫీ బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కేర్ టేకర్, కేర్ టేకర్ పెన్షన్ పెంపుదల కోసం ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. కండరాల క్షీణత బాధితులు తమకు తాముగా ఏ పని చేసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉంటూ, వీల్ చైర్లకు పరిమితమై బతికీడుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో టీఎండీఏ రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణ కత్తుల, జనరల్ సెక్రెటరీ మడపటి రవికుమార్, కోశాధికారి గట్టు వినోద్ కుమార్, సంయుక్త కార్యదర్శి సతీష్ కుమార్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ రఘు, హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ యాదవ్, మనీష్, కార్తీక్, సాయి, శేఖర్ ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



భూదాన్‌పోచంపల్లి జెడ్పీ హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఆలేరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



బొమ్మలరామారం : మర్యాల జెడ్పీ హైస్కూల్‌లో..



రాజాపేట : పారుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..